PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 87 | 12 ఆదివారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

- హైదరాబాద్‌లో తొలి సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ హబ్
- టీ-వర్క్స్‌లో హబ్‌ను ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్,జులై 1( ప్రజా సీమ):

సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది.

...మిగతా 2 లో...



## భారత్ లక్ష్యం యుద్ధం కాదు

- ప్రపంచ శాంతి, స్థిరత్వమే మా విధానం
- భద్రతకు ముప్పు వాటిల్లినందునే ఆపరేషన్ సిందూర్
- అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం
- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టీకరణ

విశాఖపట్నం,జూలై11( ప్రజా సీమ):

భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు.

...మిగతా 2 లో...





## షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం

- ఆరుగురని దారుణంగా హత్య చేసిన సైకో
- ఫోక్సో కేసు పెట్టారని ముగ్గురి హత్య
- విచిత్రంగా భార్యా ఇద్దరు పిల్లల నరికివేత
- అనంతరం గ్రామం నుంచి పరార్
- నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు
- సైకోను పట్టుకోవాలంటూ గ్రామస్థుల ఆందోళన

02



## ఫార్చ్యూన్ జాబితాలో నారా బ్రహ్మణి

- మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ 2026 అవార్డు అందచేత
- అభినందనలు తెలిపిన చంద్రబాబు, నారా లోకేశ్

అమరావతి,జూలై11 ( ప్రజా సీమ):

హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణికి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు దక్కింది.

## భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

- ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుంది
- ప్రవాస భారతీయులు కృషి ఇందుకు ప్రధాన కారణం
- న్యూజిలాండ్ పర్యటనలో ప్రవాస భారతీయులతో మోడీ



ఆక్లాండ్,జులై 1( ప్రజా సీమ):

భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభిం చేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవం తమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగింది.

...మిగతా 2 లో...

## బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

- హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ కారిడార్
- దేశంలో 7 బుల్లెట్ ట్రైన్లకు మూడు తెలంగాణకే
- దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ
- ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తి
- వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర అంశంపై అశ్వినీ వైష్ణవ్




హైదరాబాద్,జులై 1( ప్రజా సీమ):

తెలంగాణకు రైల్వే బడ్జెట్‌ను కేంద్రం భారీగా పెంచిందని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో వికసిత్ భారత్-2047.. సాంకేతికత పాత్ర' అనే అంశం నిర్వహించిన సదస్సులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో కలిసి అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్, చెన్నై, బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు రానున్నాయని తెలిపారు. యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి ఇచ్చిన రైల్వే బడ్జెట్ రూ.880 కోట్లు మాత్రమే.. మోదీ సర్కార్ కేవలం తెలంగాణకే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 1,300 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు.

...మిగతా 2 లో...




## పిల్లలే మన నిజమైన సంపద

విజయవాడ,జూలై11 ( ప్రజా సీమ):

జనాభా నియంత్రణ కాదు.. జనాభా సంరక్షణ నినాదం రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు జనాభా తగ్గాలని అందరం కోరుకున్నామని, ఇద్దరికంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చెప్పామని అన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు మారుతు న్నాయని తెలిపారు. పిల్లలే సంపద అనే మాటను నిజం చేస్తామన్నారు. విజయవాడలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా జనాభా తగ్గిపోతోంది. యువత ఆశలు, ఆకాంక్షలను సాకారం చేయాలి. ఆడపిల్లలు ఇప్పుడు ఇంటికి భారం కాదు.. ఆస్తి. ఐటీ చదువుకోవాలని గతంలో ఆడపిల్లలను ప్రోత్సహించా. వరకట్నం కాదు.. ఆడపిల్లలకే ఎదురుకట్నం ఇచ్చే పరిస్థితి వచ్చింది. పిల్లలు వద్దనుకునే దంపతులు పెరగడం దురదృష్టకరం అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏటా జనాభా తగ్గిపోతోంది. నగరాలు, అర్బన్ ప్రాంతాల్లో జనాభా బాగా తగ్గిపోతోంది. పిల్లల సంఖ్య తగ్గి.. వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ఇంట్లో పెద్దలు లేకపోతే పిల్లల పెంపకంలో అనేక ఇబ్బందులు వస్తాయి. పిల్లలే మన రాష్ట్ర సంపద.. వారితోనే ఆర్థిక ప్రగతి. సరిపడా జనాభా లేకుంటే అనేక సమస్యలు వస్తాయని హెచ్చరించారు. పిల్లల్ని పెంచే బాధ్యతను తండ్రి కూడా తీసుకోవాలి. ఇంటిపని, వంటపని అనే తేడా లేదు. అన్నింట్లోనూ మగవాళ్లు సాయం చేయాలి. సంజీవిని కింద డిజిటల్ ఆరోగ్య రికార్డులు తీసుకుంటున్నాం. మెంటల్ సిక్‌నెస్ అతిపెద్ద సమస్యగా తయారైంది. సోషల్ మీడియా వల్ల మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. విలువైన సమయం వృథా చేసుకుంటున్నారు. నేటి యువత యోగా, ధ్యానం అలవరచుకోవాలని సూచించారు. 60 ఏళ్లు దాటాక సమాజం కోసం పని చేయాలి. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలి. నైపుణ్యాలు పెంచుకోవాలి. నియంత్రణ లేకుంటే ఏ టెక్నాలజీ అయినా ప్రమాదమే. ప్రతి ఒక్కరూ జీవితాన్ని సరిగా ప్లాన్ చేసుకోవాలి. జనాభా తగ్గిపోతే అనుకున్న లక్ష్యాలు సాధించలేం. 2040కే స్వర్ణాంధ్ర సాధించుకునే సత్తా మనకుందని చంద్రబాబు అన్నారు.ప్రపంచ జనాభా దినోత్సవం 2026 చరిత్రలో నిలిచిపోతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విజయవాడలోని అంబేద్కర్ కళావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి వైద్యులు, వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. నేడు ప్రపంచంలో ఎక్కడ చూసినా అత్యధిక ఆదాయం సంపాదించేవారు తెలుగువారేనని తెలిపారు.

**జనాభా నియంత్రణ కాదు.. జనాభా సంరక్షణ నినాదం రావాలి**

**దక్షిణాదిలో జనాభా తగ్గడం ఆందోళనకరం**

**ప్రపంచ జనాభా దినోత్సవంలో చంద్రబాబు**

...మిగతా 2 లో...



## నన్ను చంపాలనుకుంటే ఇరాన్ మటాష్...

- వేయి క్షిపణులు ఇరాన్‌పై ఏకకాలంలో దాడి
- ఊహించని విధంగా ఇరాన్‌ను అంతం చేస్తాం
- సైన్యానికి ఆదేశాలు ఇచ్చి పెట్టాను
- సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ హెచ్చరికలు

వాషింగ్టన్,జూలై11( ప్రజా సీమ):

అమెరికా-ఇరాన్ మధ్య తాత్కాలిక ఒప్పందం కుదిరినప్పటికీ.. ఉద్రిక్తతలు ఏమాత్రం సమసిపోలేదు. రెండుదేశాలు పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ వారు తనను హత్య చేయాలని ప్రయత్నిస్తే.. క్షిపణుల వర్షం తప్పదని హెచ్చరించారు. డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. తనపై హత్యా యత్నం చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తే, ఆ దేశంపై క్షిపణుల వర్షం తప్పదని వార్నింగ్ ఇచ్చారు. తాము ఇప్పటికే 1,000 క్షిపణులను సిద్ధం చేసి ఉంచామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వేల క్షిపణులతో భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. నన్ను హత్య చేయాలని ఇరాన్ ప్రయత్నిస్తే భారీ విధ్వంసం తప్పదు. 1,000 క్షిపణులు ఇప్పటికే లక్ష్యాలను గురిపెట్టి సిద్ధంగా ఉన్నాయి. అంతటితోనే ఆగదు.

...మిగతా 2 లో...

# పిల్లలే మన నిజమైన సంపద

మొదటిపేజీ తరువాయి

ఆరోజు ఐటీ గురించి మాట్లాడానని.. ఈరోజు ఏఐ గురించి మాట్లాడుతున్నానని చెప్పారు. ఆనాడు తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించాలంటే చాలా ఆలోచన చేసే వారని పేర్కొన్నారు. ఆనాడు త్వరగా పెళ్లిళ్లు చేసి అత్తగారింటికి పంపిస్తే బాధ్యత అయిపోతుందని అనుకునేవారని సీఎం చంద్రబాబు చెప్పారు. అప్పుడు మగపిల్లలకు పోటీగా ఆడపిల్లలు ఎదగాలని బాగా చదివించాలని చెప్పానని గుర్తుచేశారు. ఉద్యోగాల్లో, కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు కూడా ప్రవేశపెట్టామని తెలిపారు. అప్పుడు వరకట్నం ఉండేదని.. ఇప్పుడు ఎదురు కట్నం వచ్చిందని ప్రస్తావించారు. ఆడపిల్లలే ఎదురు కట్నం తీసుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. నేడు భర్తల కన్నా భార్యల ఆదాయం ఎక్కువగా ఉందని వివరించారు. తనకన్న తన సతీమణి ఆదాయం, తన కొడుకు కంటే.. తన కోడలు ఆదాయమే ఇప్పుడు ఎక్కువుగా ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




# ఫార్చ్యూన్ జాబితాలో నారా బ్రహ్మణి

మొదటిపేజీ తరువాయి

ప్రముఖ బిజినెస్ మ్యాగజైన్ 'ఫార్చ్యూన్ ఇండియా' ప్రకటించిన మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ - 2026 జాబితాలో ఆమె చోటు సంపాదించారు. భారతదేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తల జాబితాలో బ్రాహ్మణి నిలవడం విశేషం. దిల్లీలో జరిగిన ఫార్చ్యూన్ ఇండియా 'మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్ 2026' సదస్సులో బ్రాహ్మణికి ఈ అవార్డును అందజేశారు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రస్థానంలో రైతుల పాత్ర ఎనలేనిదని, పాల ఉత్పత్తిలో నూతన సాంకేతికతను జోడిస్తూనే.. అన్నదాతల జీవనోపాధిని మెరుగుపరచడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా బ్రాహ్మణి స్పష్టం చేశారు. ఈ అరుదైన గుర్తింపును హెరిటేజ్ ఫుడ్స్ కుటుంబానికి, రైతులకు, సంస్థ ఉద్యోగులకు అంకిత మిస్తున్నట్లు ప్రకటించారు. తన భార్య సాధించిన ఘనతపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఫార్చ్యూన్ ఇండియా ప్రకటించిన 100 మంది అత్యంత ప్రభావవంతమైన మహిళల జాబితాలో బ్రాహ్మణి నిలవడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. ఇలాగే ప్రతిభను చాటుతూ, నాయకత్వ లక్షణాలతో మరిన్ని అవరోధాలను అధిగమించాలని ఆకాంక్షించారు. 'ఫార్చ్యూన్ ఇండియా' విడుదల చేసిన 'మోస్ట్ పవర్‌ఫుల్ విమెన్' జాబితాలో నారా బ్రాహ్మణికి చోటు దక్కడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. బ్రాహ్మణి ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో స్థానం సంపాదించడం ఎంతో అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. ఇది ఆమె నాయకత్వం, దూరదృష్టి, అంకితభావానికి దక్కిన అరుదైన గుర్తింపని కొనియాడారు. బ్రాహ్మణి సాధించిన ఈ ఘనత యువతులకు, ముఖ్యంగా తెలుగు అమ్మాయిలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. భవిష్యత్‌లో కూడా బ్రాహ్మణి మరిన్ని విజయాలు సాధిస్తూ, కొత్త మైలురాళ్లను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తన సందేశంలో తెలిపారు.

# షాబాద్ పరిధిలో కనీవినీ ఎరుగని దారుణం

మొదటిపేజీ తరువాయి

**రంగారెడ్డి,జూలై11( ప్రజా సీమ):**

రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. పోక్సో కేసులో జైలు నుంచి వచ్చిన ఓ కిరతాకుడు నరమేథం సృష్టించాడు. ఏకంగా ఆరుగురిని దారుణంగా నరికి చంపాడు. ఆరుగురు హత్యకు గురైన ఘటన కలకలం సృష్టించింది. షాబాద్ మండల కేంద్రంలోని దైవాలగూడలో శుక్రవారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. పోక్సో కేసు పెట్టారనే కక్షతో రాజ్‌కుమార్ (28) అనే దుర్మార్గుడు ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు. దైవాలగూడకు చెందిన పార్వతి రాజ్ కుమార్ కట్టుకున్న భార్య, ఇద్దరు కుమారులతో పాటు, తనపై పోక్సో కేసు పెట్టిన మైనర్ బాలిక, ఆమె తల్లి లక్ష్మి, నాయనమ్మ రుక్కమ్మలను కత్తితో నరికి చంపాడు. మొదట షాబాద్ పీఆర్ఆర్ స్టేడియం సమీపంలో ఉన్న మైనరు బాలిక (17)ఇంట్లోకి ప్రవేశించి.. ఆమెను బలవంతంగా లాక్కెళ్లే క్రమంలో బాలిక తల్లి, నాయనమ్మ అడ్డు పడ్డారు. నిందితుడు వారిద్దరినీ కత్తితో పొడిచి చంపాడు. అనంతరం బాలికను దైవాల గూడ సమీపంలోని అఖిల్ సాగర్ చెరువు సమీపంలోకి తీసుకెళ్లి పీక కోసి హత్య చేశాడు. అనంతరం దైవాలగూడలోని తన ఇంటికొచ్చి భార్య సరిత (33)తో పాటు ఇద్దరు కుమారులు పరీక్షిత్ (4), దైవీక్షిత్ (2)లను కత్తితో పీకలు కోసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత తండ్రి అరుణ్ కుమార్‌కు ఫోన్ చేసి నేనే ఆరుగురిని చంపాను, నేను కూడా చనిపోతున్నానని చెప్పాడు. దీంతో అరుణ్‌కుమార్ పోలీసులకు సమాచారం అందించారు. షాబాద్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనాస్థలిని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి పరిశీలించారు. బాలికను వేధించాడని ఆమె తల్లి మే 16న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోక్సో కేసు నమోదు చేసి రాజ్‌కుమార్‌ను అరెస్టు చేశారు. బెయిల్‌పై తిరిగొచ్చిన నిందితుడు.. అర్ధరాత్రి ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందితుడు రాజ్‌కుమార్.. ఏడేళ్ల క్రితం సరితను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అయినా భార్యను ఇద్దరు పిల్లలను కూడా చంపడం అతని సైకో మనస్తత్వానికి నిదర్శనంగా చూడాలి. ఆరుగురి హత్య కేసులో మృతుల బంధువుల ఆందోళనతో షాబాద్‌లో ఉద్రిక్తత నెలకొంది. నిందితుడిని తమకు అప్పగించాలంటూ షాబాద్-కంది రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. రాజ్‌కుమార్‌ను వెంటనే అరెస్ట్ చేయకపోతే మరొకరి ప్రాణం తీస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుడు రాజ్‌కుమార్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, ఏడు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని ఫ్యూచర్‌సిటీ సీపీ తరుణ్ జోషి తెలిపారు. నిందితుడు భార్య, పిల్లలను కూడా హత్య చేయడం పోలీసులను సైతం ఆశ్చర్యానికి గురి చేసిందని సీపీ తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే 260 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో 40 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణకు నిధులు ఇచ్చామన్నారు. దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు.ఇవి అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుందని అన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని అశ్విని వైష్ణవ్ అన్నారు. వందేభారత్ రైళ్లు ప్రపంచస్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందించబడ్డాయని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇప్పటికే ఐదు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మరిన్ని సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా 36,000 కి.మీ. కొత్త రైల్వే ట్రాక్‌లు నిర్మించామని తెలిపారు. అలాగే 2,700 కి.మీ. డెడికేటెడ్ ÷-రెట్ కారిడార్ పూర్తి చేసినట్లు వెల్లడించారు. దేశంలోని రైల్వే నెట్‌వర్క్‌లో 99.4శాతం విద్యుద్దీకరణ పూర్తయిందని, దీంతో డీజిల్‌పై ఆధారపడటం దాదాపు పూర్తిగా తగ్గిపోయిందని చెప్పారు. తెలంగాణకు ఇప్పటికే ఐదు వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మరిన్ని సేవలు ప్రారంభమవుతాయని చెప్పారు.

# భారత్-న్యూజిలాండ్ బంధం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి

శనివారం ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యా యని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా'ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు. ఈ దేశంతో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉందని గుర్తుచేసిన మోదీ.. రాజకీయాల్లోకి రాకముందే న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం వచ్చిందని చెప్పారు. నాడు ఓ న్యూజిలాండ్ వాసి తనకు మఫ్లర్, టోపీ, గ్లౌజులు కానుకగా ఇచ్చిన విషయాన్ని స్మరించుకున్నారు. ఆ మఫ్లర్‌ను ఇప్పటికీ జాగ్రత్తగా భద్రపరుచుకున్నానని, అందులో న్యూజిలాండ్ దేశీయుల ప్రేమనూ అంతే ఆప్యాయంగా కాపాడుకుంటున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆ దేశ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సహా ప్రభుత్వ ప్రతినిధులు, లేబర్ పార్టీ నాయకులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-న్యూజిలాండ్ బంధాలకు అక్కడి అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లడంలో ఎన్ఆర్ఐల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

## నాయినిపల్లి మైసమ్మ దేవస్థానాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్.

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి ప్రజా సీమ జూలై 11**

అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ. ప్రతి ఆదివారం వచ్చే వేలాది మంది భక్తులకు అన్ని వసతులు కల్పించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచన. ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని ఆదేశం. ట్రాఫిక్ సమస్యల నివారణకు రహదారి విస్తరణ, ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళిక రూపొందించాలని సూచన. వాహనాల పూజల కోసం ప్రత్యేక స్థలం, యూ-టర్న్, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశం. ఆలయ అభివృద్ధిపై సోమవారం గ్రామసభ నిర్వహించి తీర్మానాలు చేయాలని కలెక్టర్ ఆదేశం గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొని అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని సూచన.దేవదాయ శాఖ అనుమతులతో ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఈవోకు ఆదేశం. ప్రతి ఆదివారం జరిగే అన్నదానాలు, విందు కార్యక్రమాలకు ఒకే విధమైన నిబంధనలు అమలు చేయాలని సూచన. విందు కార్యక్రమాలకు ఈవో ద్వారా అనుమతులు, ఎక్సైజ్ శాఖ అనుమతులు తప్పనిసరి చేయాలని ఆదేశం. భక్తులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం. పెద్ద కారుపాముల గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్. ఈ నెల 24లోగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.అర్హులైన ప్రతి ఓటరును ఓటరు జాబితాలో నమోదు చేయాలని బీఎల్వోలకు కలెక్టర్ ఆదేశం.



## నన్ను చంపాలనుకుంటే

# ఇరాన్ మటాష్...

మొదటిపేజీ తరువాయి

అవసరమైతే మరిన్ని దాడులు జరుగుతాయి. ఇప్పటికే ఈ విషయమై సైన్యానికి ఆదేశాలు అందాయి. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యం సిద్ధంగా ఉంది' అని ట్రంప్ హెచ్చరించారు. తనపై ఇరాన్ హత్యాయత్నం చేసే అవకాశం ఉందని గతంలో కూడా ట్రంప్ ఆరోపించారు. అలాంటి ప్రయత్నం జరిగితే అమెరికా ప్రతిస్పందన అత్యంత తీవ్రంగా ఉంటుందని, ఇరాన్ కీలక సైనిక స్థావరాలపై భారీ దాడులు జరుగుతాయని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే హోర్ముజ్ జలసంధి, అణు ఒప్పందం వంటి అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ హెచ్చరికలు పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం కనబడుతోంది. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను పూర్తిగా ధ్వంసం చేయడానికి తమ సైన్యం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. అంతకుముందు మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. తనను చంపడంలో ఆ దేశం సఫలమైతే.. తదుపరి ఏం చేయాలన్నదానిపై ఇప్పటికే సూచనలు జారీ చేశానన్నారు. 'ఏదైనా జరిగితే.. ఇంతకు ముందెన్నడూ లేనంత భారీ స్థాయిలో ఇరాన్ పై బాంబుల వర్షం కురిపించాలని నేను సూచనలు జారీ చేశా. అయితే టెహ్రాన్ నన్ను చంపడంలో విఫలమవుతుందని ఆశిస్తున్నా అని పేర్కొన్నారు. హర్మ్యూజ్‌లో ప్రయాణిస్తోన్న నౌకలపై ఇరాన్ దాడులు చేయడం.. ఆ వెంటనే ఆ దేశంపై అమెరికా క్షిపణుల వర్షం కురిపించడంతో మరోసారి పశ్చిమాసియాను యుద్ధమేఘాలు కమ్మేశాయి. ఈ క్రమంలోనే డీల్ ముగిసిందంటూ ట్రంప్ ప్రకటన చేశారు. దాంతో.. ఇప్పటికే అంగీకరించిన అంశాల్లో వేటినైనా ఉల్లంఘిస్తే ప్రతిచర్య తప్పదని ఇరాన్ హెచ్చరించింది. చర్చలను కొనసాగించాలని తాము కోరినట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కూడా ఖండించింది. తాము లొంగిపోవడంతోనే యుద్ధం ముగియదని ఇరాన్ పార్లమెంటర్ స్పీకర్ ఘాలిబఫ్ పేర్కొన్నారు.యుద్ధాన్ని ముగించడం ప్రపంచ దేశాలకు ప్రాధాన్యాంశం. ఇరాన్ లొంగిపోవడంతో ఎప్పటికీ ఈ యుద్ధం ముగిసిపోదని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అమెరికన్లు ఎప్పుడైతే అవగాహన ఒప్పందాన్ని ఉల్లంఘిస్తారో.. అప్పుడు మమ్మల్ని మేము రక్షించుకోవడానికి సిద్ధంగా ఉంటాం అని వెల్లడించారు. అలాగే యుద్దానికి సిద్ధంగా ఉన్నవారే.. అమెరికాతో చర్చలు జరపగలరని వ్యాఖ్యానించారు.

# సెమీకండక్టర్ రంగంలో మరో కీలక ముందడుగు

మొదటిపేజీ తరువాయి

దేశంలోనే తొలి సీఎంపీ కెమికల్ మెకానికల్ పాలిషింగ్ ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు శనివారం ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. చిప్ తయారీ పక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శీధర్ బాబు తెలిపారు. సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శీధర్ బాబు వెల్లడించారు.

# భారత్ లక్ష్యం యుద్ధం కాదు

మొదటిపేజీ తరువాయి

భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మారిటైమ్ విజన్-2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్‌బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారత్‌ను ప్రపంచ స్థాయి షిప్‌బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. భవిష్యత్తులో యుద్ధాలు కృత్రిమ మేధతో జరుగుతాయని, కానీ దేశం పట్ల ప్రేమ, సుక్షితులైన సైనికులు, సమర్ధవంతమైన సైనిక సత్తా ఉంటే యుద్దాలను గెలవవచ్చు అని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత రక్షణ, ఏరోస్పేస్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ కొత్త శక్తికేంద్రంగా మారినట్లు ఆయన తెలిపారు. కొత్త టెక్నాలజీలు, సంప్రదాయ విధానాలు ఒకటికి ఒకటి వేరు కాదు అని, ఒకదానిపై ఒకటి ఆధారపడుతాయని, పోటీపడుతాయని, సంప్రదాయ ఎ÷-లాట్‌ఫామ్‌లు లేకుండా.. కొత్త టెక్నాలజీ అసంపూర్ణంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ యుద్ధనౌకలోని 75 శాతానికి పైగా భాగాలు స్వదేశీ సాంకేతికతతో రూపొంది ంచబడ్డాయి. భారతదేశంలోనే వీటిని తయారు చేశారు.భారతదేశ రూపకల్పన సామర్థ్యం, తయారీ నైపుణ్యం, ఆత్మనిర్భర్ భారత్ సంకల్పం, అలాగే దేశ రక్షణ రంగంలో పెరుగుతున్న స్వదేశీ శక్తికి ఇది సజీవ నిదర్శనమని మంత్రి రాజ్‌నాథ్ అన్నారు. మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని నిర్మించారు. బరాక్, బ్రహ్మోస్ వంటి అత్యాధునిక క్షిపణి వ్యవస్థలతో సముద్రం, గగనతలంలోని లక్ష్యాలను సమర్ధవంతంగా ఛేదించే సామర్థ్యం ఈ యుద్ధనౌకకు ఉందని అధికారులు వెల్లడించారు.

# ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సుకై ఎంప్లాయిస్ యూనియన్ సుదీర్ఘ పోరాటం

## – 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి స్పష్టం

## – మదనపల్లెలో ఘనంగా యూనియన్ 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆర్టీసీ కార్మికుల పక్షాన ఎంప్లాయిస్ యూనియన్ రాజీలేని పోరాటం చేస్తోందని ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు. 1,2 డిపోల కమిటీల ఆధ్వర్యంలో శనివారం ఎంప్లాయిస్ యూనియన్ 75వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌర వాధ్యక్షులు ఎన్.నాగూర్ వలి హాజరై జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఎంప్లాయిస్ యూనియన్ 75వ వసంతంలోకి అడుగుపెడుతుండడం చారిత్రాత్మక అధ్యాయమన్నారు. 75 సంవత్సరాలలో ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ సాధించిన విజయాలు అజారమర మన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర రోడ్డు రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు. అలాగే ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాల కేటాయించడానికి తనవంతు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. యూనియన్ బలోపేతానికి అలుపెరగని కృషి చేస్తున్నామని, కార్మికుల ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే హక్కులను సాధించుకోవచ్చునని పిలుపు నిచ్చారు. ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా చైర్మన్ పి.వి బయ్యారెడ్డి, జిల్లా అసిస్టెంట్ సెక్రటరీలు పి.శారద, కె.ఎల్ దేవి, ఎస్.కె రెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ ఎ.సెల్వి, మదనపల్లి – 1 డిపో ఈయు ప్రెసిడెంట్ కె.శివయ్య, డిపో సెక్రెటరీ కె.ఈశ్వరప్ప, గ్యారేజ్ సెక్రెటరీ జి.రాజశేఖర్ మరియు మదనపల్లి 2 డిపో సెక్రెటరీ సి.ఎ బాబు, గ్యారేజ్ ప్రెసిడెంట్ అజ్మ హుస్సేన్, గ్యారేజ్ సెక్రెటరీ బాబ్జాన్ రెండు డిపోల సభ్యులు, ఈయు కమిటీ సభ్యులు, సీనియర్ సభ్యులు, మహిళా సభ్యులు, ఆఫీసు సిబ్బంది, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు ఎమ్మెల్యేను కలిసిన గుగ్గిళ్ళ నాగార్జున

**వీరబల్లి ప్రజా సీమ**

రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాతంశెట్టి నాగేంద్ర, వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని. వీరబల్లి మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ నాగార్జున, వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విశేష సేవలు అందిస్తున్న వారిద్దరినీ కలవడం జరిగిందన్నారు. రైల్వే కోడూరి ఎమ్మెల్యే అని తాతంశెట్టి నాగేంద్రా, ను గౌరవభదంగా సత్కరించడం జరిగిందన్నారు. రాజకీయ వ్యవహారాలను విధివిధానాలను మాట్లాడడం జరిగిందని తెలియజేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ,నాయకత్వంలో కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని వారు తెలిపినట్లు ఆయన వెల్లడించారు. ఆయనతోపాటు పలువురు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వియత్నాంలో ఘోర విషాదం...

## -ఆంధ్ర తెలంగాణకు చెందిన 17 మంది పైగా మృతి -కడపకు మొబైల్ వ్యాపారి ముడియం శ్రీధర్ మృతి

## -సహాయక చర్యలు కొనసాగిస్తున్న భారత రాయబార కార్యాలయం





**కడప/న్యూఢిల్లీ/వియత్నాం, జూలై 11(ప్రజాసీమ) :**

వియత్నాంలోని ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో ప్రయాణిస్తున్న వేగ పడవ ప్రమాదానికి గురికావడంతో తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ప్రమాదంలో కడపకు చెందిన ప్రముఖ మొబైల్ వ్యాపారవేత్త ముడియం శ్రీధర్ మృతి చెందినట్లు అధికారికంగా నిర్ధారణ కావడంతో కడప జిల్లాలో విషాద ఛాయలు అలు ముకున్నాయి. స్థానిక అధికారుల వివరాల ప్రకారం, ప్రమాదానికి గురైన పడవలో మొత్తం 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు సిబ్బంది ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు ఆంధ్ర తెలంగాణకు చెందిన 17 మంది భారతీయులు మృతి చెందినట్లు సమాచారం. మరో 21 మందిని సురక్షితంగా రక్షించి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై వియత్నాం అధికారులు దర్యాప్తు చేపట్టారు.

**రాష్ట్రవ్యాప్త పంపిణీదారుల విదేశీ పర్యటనలో విషాదం:**

ఓ ప్రముఖ మొబైల్ సంస్థ తన రాష్ట్రవ్యాప్త పంపిణీదారుల కోసం నిర్వహించిన విదేశీ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు వ్యాపారులు వియత్నాం వెళ్లారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 25 నుంచి 28 మంది పంపిణీదారులు ఈ విహారయాత్రలో పాల్గొన్నారు. ఫూ క్వాక్ ద్వీపం సమీపంలో పర్యాటకులు ప్రయాణిస్తున్న పడవ ప్రమాదవశాత్తు బోల్తాపడటంతో ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల్లో ఎక్కువ మంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులే ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీకి చెందిన కొందరు సెల్‌ఫోన్ వ్యాపారులు కూడా మృతి చెందినట్లు సమాచారం.

**కడపకు చెందిన శ్రీధర్ మృతి.. నయిమ్ సురక్షితం**

మొదట కడపకు చెందిన శ్రీధర్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం అందగా, అనంతరం ఆయన మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. కడపకు చెందిన ముడియం శ్రీధర్ తన సహచరుడు నయిమ్తో కలిసి ఈ పర్యటనకు వెళ్లారు. ప్రమాద సమయంలో నయిమ్ సురక్షితంగా బయటపడగా, అక్కడి పరిస్థితులను వీడియోల రూపంలో సామాజిక మాధ్యమాల ద్వారా పంపించారు. అలాగే శ్రీధర్ కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఘటనకు సంబంధించిన వివరాలను తెలియజేస్తున్నారు. మృతుడు ముడియం శ్రీధర్ గత 25 సంవత్సరాలుగా "కౌశిక్ కమ్యూనికేషన్స్" పేరుతో మొబైల్ వ్యాపార రంగంలో కొనసాగుతున్నారు. ఆయనకు కుమారుడు కౌశిక్ (18), కుమార్తె కిరణ్మయి ఉన్నారు.

**జిల్లా యంత్రాంగం అప్రమత్తం.. కలెక్టర్ స్పందన**

ప్రమాదం జరిగిన వెంటనే కడపకు చెందిన బాధితుల వివరాలను తెలుసుకునేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు ప్రారంభించింది. అనంతరం ముడియం శ్రీధర్ మృతి నిర్ధారణ కావడంతో కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని తెలిపారు.

**భారత రాయబార కార్యాలయం ప్రత్యేక నియంత్రణ కేంద్రాలు:**

ఈ ఘటనపై వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పూర్తి వివరాలను సేకరిస్తున్నామని తెలిపింది. బాధిత కుటుంబాలకు సమాచారం, సహాయం అందించేందుకు హో చి మిన్ నగరంలోని భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంతో పాటు హనోయిలో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కూడా పేర్కొంది.

**సహాయం కోసం సంప్రదించాల్సిన నియంత్రణ కేంద్రాల ఫోన్ నంబర్లు:**

- 084 36 281 7930
- 084 91 552 3714
- 084 33 452 0414
- హనోయి నియంత్రణ కేంద్రం: 084 91 308 9165

ముడియం శ్రీధర్ మృతి వార్త తెలిసిన వెంటనే కడప జిల్లాలోని బంధువులు, స్నేహితులు, వ్యాపార వర్గాలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాయి. ఈ ఘటనతో తెలుగు రాష్ట్రాల్లో విషాద వాతావరణం నెలకొంది.

# మిట్స్ యూనివర్శిటీకి మరో ప్రతిష్టాత్మక గుర్తింపు

## - మద్రాస్ ఐఐటీ ఎన్.పీ.టీ.ఈ.ఎల్ వారిచే సర్టిఫికెట్ ప్రదానం

**మదనపల్లె (ప్రజా సీమ) :**




మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)కు జాతీయ స్థాయిలో 10వ స్థానం దక్కించుకుని ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.రామనాథన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ వారు మరియు ఎన్.పీ.టి.ఈ.ఎల్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఆన్లైన్ లో జనవరి – మే 2026 సెషన్ లో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు మొత్తం 8758 సర్టిఫికెట్ కోర్సెస్ కు హాజరు కాగా అందులో 7484 ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో ఎన్.పీ.టీ.ఈ.ఎల్ సర్టిఫికెట్ ను పొందడమే కాక, 925 మందికి గోల్డ్ రేటింగ్, సిల్వర్ 1690, ఎలైట్ 2743 మరియు టాపర్లుగా 170 మందికి లభించిందన్నారు. అంతేకాకుండా కళాశాలకు ఎఎఎ రేటింగ్ తోపాటు టాప్ 20లో మిట్స్ కళాశాల 10వ ర్యాంక్ గా గుర్తింపును అందించినట్లు ఆయన అన్నారు. చెన్నైలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఐఐటీ మద్రాస్)లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. పృథ్వీరాజన్ కు ఎన్.పీ.టి.ఈ.ఎల్ కోఆర్డినేటర్స్ ప్రొఫెసర్ ప్రతాప్ హరిదాస్, ప్రొఫెసర్ ఆండ్రూ తంగరాజ్ మరియు ప్రొఫెసర్ రామ్ కుమార్లు అవార్డును అందజేశారు. కళాశాలకు ఎన్.పీ.టీ.ఈ.ఎల్ వారు అందించిన ఈ గుర్తింపుకు కృషిచేసిన విద్యార్థులు మరియు అధ్యాపకులు మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ విద్యార్థులు, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఆంజనేయులు ను పరామర్శించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి

**రైల్వే కోడూరు (ప్రజా సీమ)**

రైల్వే కోడూరు పట్టణంలో నివసిస్తున్న యర్రతోటి ఆంజనేయులును అయన స్వగృహానికి వెళ్లి పరామర్శించిన వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వాయిస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఇటీవలే ఆసుపత్రి నందు చికిత్స తీసుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా స్వయంగా వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఉప సర్పంచ్ తోట శివ సాయి, సర్పంచ్ లు దార్ల చంద్రశేఖర్, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, కృష్ణ రెడ్డి, బత్తల సుబ్రమణ్యం, రమణ రెడ్డి, మరియు పార్టీ నాయకులు ధ్వజారెడ్డి వెంట పాల్గొన్న వారిలో వున్నారు.



# స్మశానాలను సైతం వదలని ఇసుకాసురులు

## - అధికారుల కళ్లు కప్పి సెలవు రోజుల్లో ఇసుక తరలింపు



**రామసముద్రం (ప్రజా సీమ) :**

మండలంలోని ఆర్.నడింపల్లి పంచాయతీలో బలసముద్రం చెరువు క్రింద ఒడ్డోని చెరువుకు వెళ్లే వంకలో స్మశానాలు సైతం తొలగించేసి ఇసుకను తరలిస్తున్నారని మిట్టపల్లి గ్రామ స్తులు రాజా శనివారం ఇసుక తరలి స్తుండగా అడ్డుకున్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశానం కూడా లేకుండా ఈ ఇసుక దందా కొంతమంది చేస్తున్నారని వాపోయారు. వర్షం పడి నీరు వస్తే వ్యవసాయ పొలాలపైన వెళ్తాయని గ్రామంలో ఎవరైనా చనిపోతే కూడా వాళ్లని ఎక్కడ దహనం చేయాలో తెలియదని, అధికారులు లేని సమయం చూసుకొని సెలవలరోజులలో జెసిబి సహాయంతో చేదును చేసి భారీగా ఇసుకని తరలిస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు మండిపడ్డారు. ఈ క్రమంలో గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిగా అధికారులు ఇక్కడ ఇసుక తీయడానికి వీలు లేదని ఆదేశించారు. వారు లేని సమయంలో ఈ వ్యవహారం అంతా జరుగుతోందన్నారు. సోమ వారం గ్రామస్తులతో మదనపల్లెకి వెళ్లి కలెక్టర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజప్ప, నారాయణస్వామి, నాగరాజ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల వైద్యానికి వరం

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి

- 23 మంది లబ్ధిదారులకు రూ.12.50 లక్షల చెక్కులు పంపిణీ

మదనపల్లె (ప్రజా సీమ) :

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట పెన్నిధి అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం ఆయన స్వయంగా 23 మంది లబ్ధిదారులకు స్వయంగా రూ.12.50 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను స్థానిక కూటమి పార్టీ నాయకులతో కలసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జహా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో మెరుగుగలేనప్పటికీ పేదబడుగు ప్రజలను ఆదుకునే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించడం ఆనందించదగ్గ విషయమని గుర్తు చేశారు.రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ పేదలను ఆదుకునే దిశగా 23 మంది లబ్ధిదారులు వివిధ ఆసుపత్రిలో చికిత్సల పొంది సంబంధిత బిల్లులను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తనకు అందించడం జరిగిందని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయానికి తీసుకెళ్లి లబ్ధిదారులకు చెక్కులను మంజూరు చేసి నేడు వారికి నేరుగా పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ సహదేవ నాయుడు,బాలుస్వామి,నవీన్ చౌదరి,రాటకొండ భారతి,గంగారపు రామ్మూర్తి నాయుడు,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),కత్తి లక్ష్మన్న,బసినికొండ విజి,చల్లా నరసింహులు,రెడ్డి రాంప్రసాద్,జె.వి.రమణ,రాయచోటి శశికుమార్,బెల్లె హారతి,భావన,బెల్లె రెడ్డి ప్రసాద్,కాశీ శ్రీరామ్ వాల్మీకి,బాలమాలి శేఖర్,వినోద్,బైగారి భారతి నాయుడు,పెరవలి మధు,జాఫరున్నిసా,మెడికల్ షాప్ షాజీద్,యర్రబల్లి వెంకటరమణారెడ్డి,పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.





# కుటుంబ ఆరోగ్యమే దేశానికి సౌభాగ్యం

## - డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య స్పష్టం





మదనపల్లె (ప్రజా సీమ) :

కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్యమని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. శనివారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం మదనపల్లెలోని జిల్లా ఆస్పత్రి నుండి ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నరసయ్య జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకొంటున్నామని,అందులో భాగంగా ఈ సంవత్సరం జులై 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు జనాభా దినోత్సవ వారోత్సవాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. పిల్లల మధ్య వ్యవధి పాటిద్దాం ఆరోగ్య వంతమైన, సంతోషకరమైన కుటుంబాన్ని నిర్మిద్దా మనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.తల్లి కావడానికి సరియైన స్త్రీ వయస్సు 18 ఏళ్లు,పురుషుని వయస్సు 21 ఏళ్లుగా బాల్యవివాహ నిషేధ చట్టాన్ని పాటిస్తూ అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లి కావడానికి సరియైన వయస్సు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాంగా ఉన్నప్పుడు మాత్రమే గర్భ ధారణకు అనుకూలమని తెలిపారు.తల్లి,బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భదారణ,బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం అను నినాదంతో అవగాహన కార్యక్రమాలు అంతటా నిర్వ హించాలని,అనుబంధ శాఖల సహకారంతో అవగాహన,చైతన్య కార్యక్రమాలు ఈ వారం రోజులపాటు విరివిగా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.టిఎఫ్ఆర్ రేటును పెంచేవిదంగా అర్హులైన దంపతులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని,దంపతులు మేమిద్దరం మాకు ముగ్గురు అనే విదంగా వారిలో జనాభా సమతుల్యత,స్థిరీకరణపైన అవగాహన కల్పించాలన్నారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ బాస్కెట్ అప్రోచ్ ద్వారా అర్హులైన దంపతులకు పిల్లల మధ్య వ్యవధి పాటించడానికి తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా వారికివారే వారికి నచ్చిన కుటుంబ నియంత్రణ పద్ధతిని ఎంచుకునే విదంగా చేయాలన్నారు.అనంతరం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ నినాదాలు చేయిస్తూ,ప్లకార్డ్స్ తో ప్రదర్శన చేస్తూ జిల్లా ఆస్పత్రి నుండి అనిబిసెంట్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనసూర్ అహమ్మద్,104నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్,యుపిహెచ్సి వైద్యులు,డాక్టర్ ఫరఖాన్,డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,ఎస్.ఓ ఓబుల్ రెడ్డి,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ మహమ్మద్ రఫీ, రాజగోపాల్,నర్సింగ్ సూపరింటెండెంట్ మంజుల, ఎస్.టి.ఎస్ ప్రభాకర్,హెల్త్ అసిస్టెంట్ గంగయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో యూరియా కొరత లేదు

## - రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు- జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :



అన్నమయ్య జిల్లాలో రైతులకు అవసరమైన మేరకు యూరియా,డీఏపీ ఎరువులు అందుబాటులో ఉన్నాయని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ తెలిపారు.శనివారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జేసి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 8వ తేదీ నుంచి ఎపి ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా జిల్లాలో యూరియా,డీఏపీ పంపిణీ జరుగుతోందన్నారు.ఈ వ్యవస్థ ఈ-క్రాప్ ద్వారా నమోదైన పంట వివరాలు,రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రీయ సిఫారసుల ఆధారంగా రైతులకు అవసరమైన ఎరువులను కేటాయిస్తోందని చెప్పారు.ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కు అవసరమైన ఎరువుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసినట్లు తెలిపారు.ఇప్పటి వరకు జిల్లాలో 16,056 మంది రైతులకు 1,389.24 మెట్రిక్ టన్నుల యూరియా,172.60 మెట్రిక్ టన్నుల డీఏపీ పంపిణీ చేశామన్నారు.రైతులు యూరియా,డీఏపీ కొనుగోలు చేయాలంటే ఈ-క్రాప్లో నమోదై ఉండాలన్నారు.వర్షాభావ పరిస్థితులు ఉన్న మండలాల్లో ఈ-క్రాప్ నమోదు చేసిన విస్తీర్ణాన్ని ఆధారంగా చేసుకుని రైతులకు అవసరమైన యూరియా,డీఏపీ పరిమాణం నిర్ణయిస్తున్నామని తెలిపారు.ఎక్కువగా యూరియా,డీఏపీ అందించడం సాధ్యం కాదని,దీనివల్ల ఎరువుల దుర్వినియోగం నివారించవచ్చన్నారు.పంట మార్పిడి లేదా మాపింగ్ సమస్యల వల్ల ఇబ్బందులు ఎదురైతే రైతులు తమ పరిధిలోని ఆర్ఎస్కేలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.రైతు ఒక పంట కోసం ఎరువులు కొనుగోలు చేసిన తరువాత అదే సీజన్లో మళ్లీ అదే పంటకు ఎరువులు ఇవ్వడం సాధ్యం కాదన్నారు.రైతన్న మిత్రుడు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రస్తుతం జిల్లాలో 8,905 మెట్రిక్ టన్నుల యూరియా,2 వేల మెట్రిక్ టన్నుల డీఏపి,798.37 మెట్రిక్ టన్నుల ఎంఓపి,7,618.58 మెట్రిక్ టన్నుల ఎన్ పికెఎస్,1,737.93 మెట్రిక్ టన్నుల ఎస్.ఎస్.పి,4 మెట్రిక్ టన్నుల కంపోస్ట్ మొత్తం కలిపి 21,064.42 మెట్రిక్ టన్నుల ఎరువు నిల్వలు ఉన్నాయన్నారు.ప్రస్తుతం జిల్లాలో డిఏపి కొరత లేదని,వర్షాలు ప్రారంభమయ్యే నాటికి అదనపు నిల్వలు కూడా జిల్లాకు చేరుకుంటాయని చెప్పారు.జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని,రైతులు లేదా డీలర్లు సమస్యలను తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు.ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు శివన్నారాయణ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో ఖరీఫ్లో వరి సాగు విస్తీర్ణం సాధారణంగా సుమారు 13 వేల హెక్టార్లలో జరుగుతుండగా,ఈసారి 7,500 నుంచి 8,000 హెక్టార్ల మధ్య సాగు నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

# 14న తలపెట్టిన ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి

## - జిల్లా ఫ్యాప్టో చైర్మన్ హేమలత పిలుపు

మదనపల్లె (ప్రజా సీమ) :

ఈనెల 14వ తేదీన అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా ఫ్యాప్టో చైర్మన్ హేమలత,నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నిరసన ప్రదర్శించారు.ఈ సందర్భంగా హేమలత, నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైనా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జాప్యం చేస్తోందన్నారు.దీనివల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.వెంటనే 12వ పీఆర్సీ ప్రకటించాలని,సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని,పెండింగ్లో ఉన్న 5 డిఏలను ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు చెల్లించాలని,పెండింగ్లో ఉన్న కారుణ్య నియమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు బోధనేతర పనులు అప్పగించరాదని,హైస్కూల్ ప్లస్ లో ఉపాధ్యాయుల భర్తీ చేపట్టాలని,మున్సిపల్ ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న పీఎఫ్ సమస్యను పరిష్కరించి,వారిని కార్పొరేషన్ కు వెళ్లడానికి అనుమతి కల్పించాలన్నారు. మెడికల్ బిల్లును సకాలంలో పరిష్కరించాలని,ప్రతి హైస్కూల్ కు బోధనేతర సిబ్బందిని నియమించాలని,కేజీబీవీ మోడల్ స్కూల్స్ గురుకుల యాజమాన్యాల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు మధుసూదన్, బిటిఏ భూపతి,ఏపీటీఎఫ్ వేణుగోపాల్ రెడ్డి,యూటీఫ్,ఎస్టియు నాయకులు రవి ప్రకాష్,పురం వెంకటరమణ,నరసింహులు,విజయ్ కుమార్,ఎగవింటి సుధాకర్, మొగిలీశ్వర్,చలపతి,బ్రాహ్మానందం,రెడ్డెప్పరెడ్డి,రెడ్డి మోహన్,మల్లేష్,గోపాల్ నాయక్,సాంబ,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.




# కోవిడ్‌పై కడప జిల్లా యంత్రాంగం అప్రమత్తం

## -ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు-కడప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ

## 24 గంటల కోవిడ్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ అందుబాటులో.. హెల్ప్‌లైన్: 9441075150

కడప, జూలై 11(ప్రజా సీమ) :

కడప జిల్లాలో ఇటీవల కోవిడ్-19 కేసులు నమోదైన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని వైఎస్సార్ కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సర్వైలెన్స్ యూనిట్ (×ఱఖా), భారత ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవిత ఆదేశాలు, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో కోవిడ్ నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేసినట్లు పేర్కొంది. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య సంస్థలు పూర్తి స్థాయి అప్రమత్తతతో పనిచేయాలని, కోవిడ్ పర్యవేక్షణను మరింత పటిష్ఠం చేయాలని ఇన్‌చార్జి మంత్రి అధికారులను ఆదేశించారు. అవసరమైన మందులు, ఆక్సిజన్, పరీక్షా కిట్లు, పీపీఈ కిట్లు, ఎన్-95 మాస్కులు తదితర వైద్య సామగ్రిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే ప్రతి ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్లు, ఐసీయూ పడకలు, వెంటిలేటర్లు, ఐసోలేషన్ వార్డులు, అత్యవసర మందులు సిద్ధంగా ఉంచి ఎప్పటికప్పుడు సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఇన్‌ఫ్లుయెంజా లాంటి లక్షణాలు (xా×), తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ (ూూ=×) కేసులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వైద్య శాఖ తెలిపింది. ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ (==ం) సిద్ధంగా ఉంచడంతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులకు అప్రమత్తత సూచనలు జారీ చేసినట్లు పేర్కొంది. కోవిడ్ పాజిటివ్ కేసులను వెంటనే గుర్తించి వారి ప్రైమరీ, సెకండరీ కాంటాక్టులను గుర్తించి పరీక్షలు నిర్వహిస్తున్నామని, అవసరమైన నమూనాలను కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఔష్త్రశీశ్రీవ +వఱశీఎవ ూవనబవఅషఱఅస్త్ర కోసం పంపిస్తున్నట్లు వెల్లడించింది. జిల్లాలో =ా-ూజ= పరీక్షలు, ఖఏ కిట్లు, ూాజు కిట్లు, చీ-95 మాస్కులు, ఆక్సిజన్, పల్స్ ఆక్సీమీటర్లు, అవసరమైన మందులు తగినంతగా అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (++ఎ), కడపలో ప్రత్యేక కోవిడ్ ఐసోలేషన్ వార్డు సిద్ధంగా ఉంచినట్లు తెలిపింది. ఆక్సిజన్ బెడ్లు, ఐసీయూ బెడ్లు, వెంటిలేటర్లు, అంబులెన్స్ సేవలు, రిఫరల్ వ్యవస్థలను కూడా సిద్ధంగా ఉంచినట్లు పేర్కొంది. ప్రజలకు కోవిడ్-19కు సంబంధించిన సమాచారం, వైద్య సలహాలు, అత్యవసర సహాయం అందించేందుకు 24ఐ7 జిల్లా కోవిడ్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్ నిరంతరం పనిచేస్తోందని, హెల్ప్‌లైన్ నంబర్ 9441075150కు సంప్రదించాలని సూచించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో xా×, ూూ=× కేసులపై ప్రత్యేక నిఘా, అర్హులైన వారికి =ా-ూజ= పరీక్షలు, ×ఎఖా పోర్టల్‌లో పాజిటివ్ కేసుల నమోదు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్‌ను పూర్తి స్థాయిలో అప్రమత్తం చేయడం, పాజిటివ్ కేసుల ప్రైమరీ, సెకండరీ కాంటాక్టులను గుర్తించి పరీక్షలు నిర్వహించడం, జిల్లాలో ఎక్కడా క్లస్టర్లు ఏర్పడకుండా నిరంతర పర్యవేక్షణ, సంసిద్ధతపై ప్రత్యేక సూచనల అమలు వంటి చర్యలు కొనసాగుతున్నాయని వివరించింది. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, దగ్గు మర్యాద పాటించడం, రద్దీ ప్రాంతాల్లో అవసరమైనప్పుడు మాస్క్ ధరించడం, శ్వాసకోశ పరిశుభ్రత పాటించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అలాగే అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని, కోవిడ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది.

# "సర్" కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి

సిద్ధవటం ప్రజా సీమ

సిద్ధవటం మండలం జ్యోతి గ్రామపంచాయతీ జ్యోతి గ్రామంలో స్వర్ణ సచివాలయం నందు సర్ కార్యక్రమంలో శనివారం ఉదయం టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సర్ కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలని బిఎల్ఓ లకు బిఎల్ఏలకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# కడప లో ఎస్ఐఆర్ సర్వే పురోగతి పరిశీలన

## టిడిపి కడప నగర అధ్యక్షులు పి.మన్సూర్ అలీ ఖాన్.



కడప జూలై 11 (ప్రజా సీమ):

తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి,కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఆదేశాల మేరకు, కడప నగరంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే పనులను ఎమ్మార్వో నాగేశ్వరరావు తో కలిసి 34, 35, 36 డివిజన్లలో క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భం గా బూత్ లెవల్ ఆఫీసర్లు నిర్వ హిస్తున్న సర్వే పనితీరు, బూత్ లెవల్ ఏజెంట్లు అందిస్తున్న సహకారం, ఇప్పటివరకు నమోదైన సర్వే శాతం, పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల సంఖ్య, ఇంకా మిగిలి ఉన్న ఫారాలు, వాటికి గల కారణాలు, అలాగే సర్వేను వేగవంతంగా పూర్తి చేయ డానికి తీసు కోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా, కొన్ని ప్రాంతాల్లో ఎస్ఐఆర్ సర్వేపై పూర్తి అవగాహన లేని ప్రజలను స్వయంగా కలిసి, వారికి సర్వే యొక్క ప్రాముఖ్యతను వివరించి, ఎన్యూమరేషన్ ఫారాలు నమోదు చేయించేలా చర్యలు చేపట్టారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హుడి వివరాలు నమోదు అయ్యేలా అధికారులు, బి ఎల్ ఓలు బిఎల్ ఎ లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేపట్టిన ప్రత్యక్ష పర్యవేక్షణ, ప్రజలకు అందించిన అవగాహనపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ నగర అధ్యక్షులకు అభినందనలు తెలిపారు.

# సెలవు రోజుల్లోనూ తరగతులు. శ్రీ ప్రగతి జూనియర్ కాలేజ్ పై ఏబీవీపీ ఆగ్రహం






**ప్రజా సీమ ప్రతినిధి - కోట**

నెల్లూరు జిల్లా కోట మండల కేంద్రమైన శ్రీప్రగతి జూనియర్ కాలేజీలో రెండవ శనివారం నాడు తరగతులు నిర్వహిస్తున్న సంస్థ ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శనివారం విద్యా సంస్థ ఎదుట నాయకులు డిమాండ్ చేశారు. కోటలోని శ్రీప్రగతి జూనియర్ కాలేజీలో ప్రభుత్వం ప్రకటించిన సెలవు దినాల్లో కూడా తరగతులు నిర్వహిస్తున్నారని విద్యార్థి విభాగం నాయకులు ఆరోపించారు. విద్యార్థులకు విశ్రాంతి దినాలు లేకుండా తరగతులు నిర్వహించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా క్యాలెండర్, సెలవు నిబంధనలను కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పట్టించుకోవడం లేదని సంబంధిత అధికారులు కూడా ఎలాంటి పర్యవేక్షణ చేయడం లేదని విమర్శించారు. అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని కుటుంబ సభ్యులతో గడిపే సమయం కూడా కోల్పోతున్నారని విద్యార్థి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను అన్ని విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు జూనియర్ కాలేజీల పై విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి తప్పు చేసిన యాజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి విభాగం నాయకులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు...

# జాతీయ లోక్ అదాలత్‌లో కడప జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం

## 94,972 కేసులు పరిష్కారం.. జిల్లా వ్యాప్తంగా 29 బెంచీల్లో విజయవంతంగా లోక్ అదాలత్ నిర్వహణ



**కడప, జూలై 11( ప్రజాసీమ) :**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు గౌరవ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 94,972 కేసులు పరిష్కరించి కడప జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని, కేసుల పరిష్కార ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వెల్లడించింది. ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా మొత్తం 29 బెంచీలను ఏర్పాటు చేశారు. కడపలో 8, ప్రొద్దుటూరులో 5, రాజంపేటలో 3, రాయచోటిలో 3, బద్వేల్‌లో 2 బెంచీలు ఏర్పాటు చేయగా, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు, రైల్వే కోడూరులో ఒక్కో బెంచిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, లోక్ అదాలత్ సభ్యులు కక్షిదారులు, వారి న్యాయవాదులతో సంప్రదింపులు జరిపి పరస్పర రాజీ ద్వారా వారి వారి కేసులను పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు రాజీ అయ్యేలా విశేషంగా కృషి చేసిన న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ అధికారులు, బ్యాంకు అధికారులు, చిట్‌ఫండ్ అధికారులు, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, వైద్య అధికారులు, జిల్లా ప్రజా సంబంధాల శాఖ అధికారులు, పత్రికా సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, బీఎస్ఎన్ఎల్ అధికారులు, ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులు, ఆల్ ఇండియా రేడియో--కడప సిబ్బంది, ఎక్సైజ్ అధికారులు, రైల్వే శాఖ అధికారులు, అడ్వకేట్ క్లర్కులు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు సహకరించిన మిగతా అన్ని శాఖల అధికారులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని, అలాగే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి-కమ్-సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ బాలిక పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడికి సహజ మరణం వరకు జీవిత కఠిన కారాగార శిక్ష.

**కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని నేర స్థలాన్ని స్వయంగా సందర్శించి దర్యాప్తుని స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ.**

**సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించిన రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి.అనిత**

**కేసును అన్నీ కొన్నాళ్ళో దర్యాప్తు చేసి నెరస్తునికి శిక్ష పడేలా చూడాలని ఆదేశాలు**

**పుత్తూరు డియస్పీ రవికుమార్ దర్యాప్తు చేసి నేరం జరిగిన మరుసటి రోజే ముద్దాయి అరెస్ట్**

**నేరం రుజువు అయ్యేలా అన్నీ కోణాల్లోనూ సాక్ష్యాల సేకరణ, త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీటు దాఖలు**

**కేసు విచారణ ని ఎప్పటికీ అప్పుడు జిల్లా యస్పీ స్వీయ పర్యవేక్షణ.**

**నేరం రుజువు కావడంతో చిత్తూరు జిల్లా పోక్సో కోర్టు ముద్దాయికి శిక్ష ఖరారు.**

**ముద్దాయి జీవించి వున్నంత వరకు కఠిన కారాగార శిక్షతో పాటు బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిహారం చెల్లించేలా ఆదేశాలు**

**బాలికల మరియు మహిళల పైన నేరాలు చేసే వారికి ఈ తీర్పు ఒక గట్టి హెచ్చరిక - ఎల్. సుబ్బారాయుడు, ఐ.పి.యస్, యస్పీ, తిరుపతి జిల్లా**

**ప్రజా సీమ ప్రతినిధి - వడమాలపేట**

తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఏ.ఎం.పురం గ్రామంలో మూడున్నర సంవత్సరాల బాలిక అదృశ్యం పైన కేసు నమోదు చేసి అన్నీ కోణాల్లో దర్యాప్తు చేయడం జరిగింది. కేసు దర్యాప్తులో భాగంగా బాలికకు వరుసకు మామ అయిన నిందితుడు పాముల.నాగరాజు, బిస్కెట్లు తీసిస్తానని ఆశ చూపించి గ్రామంలోని దుకాణానికి తీసుకెళ్లాడు. అనంతరం గ్రామ చివరలో కొత్తగా నిర్మించిన సచివాలయ భవనం సమీపంలోని పొదల్లోకి తీసుకెళ్లి అమానుషంగా లైంగిక దాడి చేసి గొంతు నులిమి హత్య చేసి చేయడం జరిగింది. ఈ అత్యంత హీనమైన నేరాన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి.అనిత స్వయంగా సంఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించి బాదిత కుటుంబ సభ్యులను ఓదార్చి నిందుతుడిని త్వరగా అరెస్ట్ చేసి ఖచ్చితంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటాము అని చెప్పడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యస్పీ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపిఎస్. ఘటన పై తీవ్రంగా పరిగణించి నేరస్తలాన్ని స్వయంగా సందర్శించి నిందితుడికి కఠిన కారాగార శిక్ష పడేలా చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని ప్రకటించడం జరిగింది. కేసులో దర్యాప్తు అధికారిగా పుత్తూరు డియస్పీ జి.రవికుమార్ ని నియమించడంతో పాటు, కేసు దర్యాప్తులో తీసుకోవలసిన చర్యల పై ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని శాస్త్రీయ ఆధారాలు, ప్రత్యక్ష సాక్ష్యాలు, వైద్య నివేదికలు మరియు క్లూస్ టీం సేకరించిన సాక్ష్యాలతో పటిష్టంగా దర్యాప్తు కొనసాగించబడింది. సంఘటన జరిగిన మరుసటి రోజే అనగా 02-11-2024 న నిందితుడు పాముల.నాగరాజు ఏ సుశాంత్ అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి కడప సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపడం జరిగింది. కేసును అన్నీ కోణాల్లో దర్యాప్తు చేసి పోక్సో కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేయడం జరిగింది. ముద్దాయి బెయిలు పై విడుదల కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగింది. కోర్టులో విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగింది. కేసును ప్రాసిక్యూషన్ తరపున వి.మోహన్ కుమారి కేసు ను వాదించడం జరిగింది. కేసు విచారణ పూర్తి అయిన తరువాత చిత్తూరు జిల్లా న్యాయమూర్తి మరియు పోక్సో ప్రత్యేక న్యాయ స్థానం ఇంచార్జ్ అయిన అరుణ సారిక తీర్పు వెలువరించడం జరిగింది. బాలిక పై లైంగిక దాడి చేసి హత్య చేసిన నిందితుడు పాముల.నాగరాజు ఏ సుశాంత్ కి అతను జీవించి ఉన్నంత వరకు కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు బాధిత కుటుంబానికి 10 లక్షల రూపాయల పరిహారం ఇచ్చే విధంగా తీర్పు వెలువరించడం జరిగింది. ఈ సందర్భమగా జిల్లా యస్పీ ఈ కేసులో దర్యాప్తు అధికారి గుమ్మడి.రవి కుమార్, ఎపిపి వి.మోహన కుమారి, కోర్టు



లైసన్ హెడ్ కానిస్టేబుల్ గిరీష్, పుత్తూరు కోర్టు హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ రాజు, దర్యాప్తు బృందంలోని కానిస్టేబుల్ లు వెంకటముని మరియు ఓంకార్ లను జిల్లా యస్పీ అభినందించడం జరిగింది. చిన్నారులు, బాలికలు మరియు మహిళల పై నేరాలకు పాల్పడే వారికి ఈ తీర్పు గట్టి హెచ్చరిక. సంఘటన జరిగిన రోజునే ఈ కేసును అత్యంత ప్రాధాన్యంతో తీసుకుని నిందితుడికి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవడం జరిగింది. తిరుపతి జిల్లా పోలీసులు ఇటువంటి కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు, పటిష్టమైన నేర నిరూపణ ద్వారా బాధితులకు న్యాయం చేయడంలో కట్టుబడి ఉన్నాం. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహరించలేరు, మహిళలు, చిన్నారుల పై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు." జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు, చిన్నారుల రక్షణ కోసం ఒక వైపు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ..బాలికల పైన నేరాల్లో పాల్గొన్న నిందితుల పై పోక్సో షీట్లు ఓపెన్ చేసి వారి పై నిరంతర నిఘా ఉంచడం జరుగుతుంది. మహిళలు మరియు చిన్నారుల భద్రతకు తిరుపతి జిల్లా పోలీసు శాఖ పూర్తి కట్టుబాటుతో పని చేయడం జరుగుతుంది...

# నిస్వార్ధమైన ప్రజాసేవ చేయడమే తన సంకల్పం

## - టిడిపి నేత,విశ్రాంత డి.ఎస్.పి సుకుమార్ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందించడమే లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నేత,విశ్రాంత డి.ఎస్.పి సుకుమార్ బాబు స్పష్టం చేశారు.పుంగనూరు పట్టణం,24వ వార్డు పరిధిలో వీధిలైట్లు వెలగకపోవడంతో శనివారం వాటిస్థానంలో కొత్తవీధి దీపాలు ఏర్పాటు చేయించడం జరిగింది.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి వాటిని నెరవేర్చడమే నాయకుల లక్షణామన్నారు.ప్రజాసేవకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.24వ వార్డులోని పలువురు ప్రజలు మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా సుకుమార్ బాబు తక్షణమే స్పందించి పరిష్కరిస్తున్నారని కొనియాడారు.భవిష్యత్తులోను వార్డు అభివృద్ధికి ఆయన బాటలు వేస్తారన్నారు.ఇటువంటి నాయకులకు మంచి పదవులు అప్పగిస్తే మరింత సేవ చేస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 24వ వార్డు మైనార్టీ నాయకులు అఫ్రోజ్,సిబ్బంది పాల్గొన్నారు.



# గంజాయి, కోడిపందాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ, స్థానిక సమస్యలపై ప్రజలతో చర్చ.





**- గ్రామాల్లో ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం సైబర్ నేరాలపై అవగాహన.**

**- మహిళలు, బాలికల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, పిల్లల విద్య ప్రాముఖ్యతపై అవగాహన.**

**ప్రజా సీమ ; తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విసిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రజలను ప్రత్యక్షంగా కలిసి స్థానిక సమస్యలు, శాంతిభద్రతల పరిస్థితిపై ఆరా తీస్తూ ప్రజలతో సమావేశాలు నిర్వహించారు.ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ ఏటీఎం కార్డు మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఓటీపీ, కేవైసీ, ఫేక్ లింకులు, పెట్టుబడి మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో 112 సేవలను వినియోగించి వెంటనే పోలీసుల సహాయం పొందాలని సూచించారు.అదేవిధంగా మహిళలు, బాలికల భద్రత, మహిళలపై నేరాల నివారణ, బాలల రక్షణ, పిల్లల విద్య ప్రాధాన్యత, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. గంజాయి, కోడిపందాలు వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అటువంటి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు అందించాలని కోరారు.రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని, అతివేగం మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, నేరాల నియంత్రణ, మహిళలు మరియు చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ సేవలను మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా వ్యాప్తంగా విసిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# మెడనూరు.సురేష్ రెడ్డి దంపతుల ప్రగతి సేవా సంస్థచే వృద్ధాశ్రమంలో భోజనాల పంపిణీ

**ప్రజా సీమ ప్రతినిధి - గూడూరు టౌన్**

నెల్లూరు జిల్లా గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు ప్రతి నెల మెడనూరు సురేష్ రెడ్డి వారి సతీమణి శాంతి దాతృత్వంతో నిర్వహించే భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి.చంద్రశేఖర్ మాట్లాడుతూ..ప్రగతి సేవా సంస్థ ద్వారా శాశ్వత కార్యక్రమాలలో ఒకటైన ఈ అన్నదాన కార్యక్రమాన్ని జీవితకాలం కార్యక్రమంగా నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న మెడనూరు.సురేష్ రెడ్డి వారి సతీమణి శాంతి అభినందనీయులని సమాజంలోని పేదల అవసరాలను గుర్తించి సహాయం చేయడంలో ఎప్పుడు ప్రగతి సేవా సంస్థ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరు.శ్రీనివాసులు ప్రగతి సేవా సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, టీచర్ మామడూరు రాధయ్య, వాచ్ షాప్ రాము, రాజశేఖర్ రెడ్డి కుమార్ నాయుడు, శ్రీహరి, కృష్ణారెడ్డి, పోతిరెడ్డి, పెంచలయ్య, నాగేంద్ర, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు...



ప్రజాసీమ

## సర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించిన ఎలక్టోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్.

**ప్రజా సీమ ప్రతినిధి - సత్యవేడు**

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ పురోగతిని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్ శనివారం పరిశీలించారు.శనివారం ఆమె స్థానిక తహసిల్దార్ శివప్రసాద్తో కలిసి దాసుకుప్పం, పుదుకుప్పం, సత్యవేడు తదితర ప్రాంతాల్లో పర్యటించి సర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించడం జరిగింది. ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ సర్ కార్యక్రమం మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉండడంతో సంబంధిత అధికారులు పరుగులు తీస్తూ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎలక్ట్రోరల్ రిటైరింగ్ అధికారి రోజ్ మండ్ క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్ పురోగతిని తెలుసుకోవడంతో పాటు ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయడానికి సంబంధిత విఎల్వోలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ క్రమంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దారు శివప్రసాద్ ఆధ్వర్యంలో సర్ ప్రక్రియ పురోగతి పై సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఓటర్లతో ధృవీకరించి తీసుకున్న ఎన్యూమిరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎలక్ట్రోరల్ రిటైరింగ్ అధికారి రోజ్ మండ్ ఆదేశించారు. ఈ నెల 14వ తేదీ లోపు సర్ ప్రక్రియ పూర్తి అయ్యేటట్టు సూపర్వైజర్లు పర్యవేక్షించాలన్నారు. సకాలంలో పూర్తి చేయాలన్న ఉద్దేశంతోనే సెలవు రోజులైన శని, ఆదివారాల్లో కూడా విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సంబంధిత బిఎల్వోలు, సహాయకులు, పర్యవేక్షణ అధికారులు అందరూ కూడా సర్ ప్రక్రియలో తలమునకలై ఎన్యూమిరేషన్ ఫారాల డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ ప్రక్రియలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పదని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డిటి వెంకటేశ్వర్, ఆర్ఐ నరేంద్ర రెడ్డి, మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు, ఉపాధి ఏపీవో విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు...





## బొజ్జల.బృందమ్మకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గాలి.మురళినాయుడు

**ప్రజా సీమ ప్రతినిధి - శ్రీకాళహస్తి**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల కుటుంబానికి చెందిన వేడుక ఘనంగా జరిగింది. మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, ప్రస్తుత శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లిగారైన బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలు ఊరందూరులోని వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి.మురళి నాయుడు బృందమ్మను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా.. పండ్లతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బృందమ్మ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆశీస్సులు వారి కుటుంబానికి మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కుమారుడు సుధీర్ రెడ్డికి సహాయ సహకారాలు అందిస్తూ..సలహాలు సూచనలు ఇస్తూ..పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పేరం ధనంజయులు నాయుడు, మోహన్ నాయుడు, సింగిల్ విండో చైర్మన్ బత్తిరెడ్డి, మాజీ మార్కెటింగ్ చైర్మన్ జైచంద్ర నాయుడు, ఎస్సీ సెల్ నాయకుడు సాలి రాజ, బాలాజీ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...



## కోర్లగుంట, పోస్టల్ కాలనీ లో ఎస్ ఐ ఆర్ పై ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జాయింట్ కలెక్టర్

**ప్రజా సీమ : తిరుపతి.**

ఎస్ ఐ ఆర్ ప్రక్రియను గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం తిరుపతి పట్టణంలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ విధానం ను జాయింట్ కలెక్టరేట్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తిరుపతి పట్టణం పోస్టల్ కాలనీ, కోర్లగుంట పరిధిలోని పోలింగ్ స్టేషన్ ల వారీగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి బి ఎల్ ఓ లకు, సూపర్వైజర్ లకు దిశా నిర్దేశం చేశారు. ఏ ఎస్ డి లిస్ట్ తయారీ, ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అర్బన్ తహసిల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపికి పట్టిన బూజు దులపడమే "రాజు" పని

**-ఆరోపణలు చేస్తాం ఆధారాలు చూపం అంటే ఎలా-అవినీతి చేసేవారికి వంత పాడాలా?**

**-వైరస్ ఆరోగ్యానికి మంచిది కాదు అలాంటి నాయకులు పార్టీకి మంచిది కాదు,,,**



ఎడిటర్ చాయిస్ (ప్రజా సీమ)

టిడిపిలో ఉన్న భోజనం దులిపేందుకు రాజు ముందుకు కదిలితే ఎక్కడ మా బయటపడతాయో అని తిరిగి ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం ఇటీవల కొందరి నాయకులకు అలవాటుగా మారింది. ఒకసారి తమ కులానికి న్యాయం చేయడం లేదని కులంలో వెయ్యి మందిలో ఉన్న ఒకరిద్దరు మాట్లాడడం, ఆ పాచిక పారకపోవడంతో ఇప్పుడు వైసీపీతో అంట కాగుతున్న కొంతమంది నాయకులు దరి చేర్చుకొని ప్రెస్ మీట్ లు పెట్టి మరి ఇన్చార్జ్ వైసీపీ వాళ్లతో కుమ్మక్కు అయ్యారు, వైసిపి వాళ్లకు పనులు చేస్తున్నారు, మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్నారు అని మొసలి కన్నీరు కార్చడం చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నట్లు ఉందని పలువురు చమత్కరిస్తున్నారు. పోనీ రాజంపేట టిడిపి ఇన్చార్జి పై ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు కనీసం ఆరోపణలకి సంబంధించి ఆధారాలు చూపమని చెప్తే మాత్రం అదేదో సామెత చెప్పినట్లు పెడతాం పెడతాం అంటూ గొంతు చించుకుంటున్నారు కానీ ఆరోపణలకు ఆధారాలు చూపండి అయ్యా అంటే మాత్రం అధిష్టానం వద్ద తేల్చుకుంటాం అంటారేంటి. టిడిపి ఇన్చార్జి పై ఆరోపణలు చేసేవారు ఇక్కడ ప్రెస్మీట్లో పెట్టడం కంటే అధిష్టానం వద్దే తేల్చుకోమని, తప్పు చేసి ఉంటే తలవంచుతానని, అలాకాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించి వైసిపితో అంట కాగుతూ టిడిపికి నష్టం కలిగించేలా వ్యవహరించే ఎటువంటి నాయకుడినైనా ఉపేక్షించేది లేదని ఇన్చార్జి స్పష్టం చేస్తుండడంతో మనకు ఈయనతో అయ్యే పని కాదు కాబట్టి ఏదో ఒకటి చేసి ఇంచార్జిని మార్చాలి. అంటే వైసీపీ మీద టిడిపి ఎజెండాతో ముందుకు వెళ్లే ఇన్చార్జి మాకు అవసరం లేదు, మాకు కేవలం కావలసింది మేము ఎవరితో కలిసినా ఎలా దోచుకున్నా, ఎంతలా దాచుకున్న, ఎన్ని కోవర్ట్ రాజకీయాలు నడిపినా మమ్మల్ని ఏమీ అనని నాయకుడే కావాలి. అలాంటి వారికే తమ మద్దతు అనేలా అర్థం వచ్చేలా అసంతృప్తి నాయకుల రాగాలు వర్ణనాతీతం. గతంలో జరిగిన ప్రెస్మీట్లోనూ, ఇటీవల జరిగిన ప్రెస్ మీట్ లలోనూ మాటిమాటికీ టిడిపి నుండి వైసీపీలోకి వెళ్లిన సుగవాసి బాలసుబ్రమణ్యం పేరు ప్రస్తావించడం చూస్తుంటే మరి ఆయన వైసీపీలో చేరి తెలుగుదేశం ప్రభుత్వాన్ని, అధినేతలను, నాయకులను తిడుతున్న కూడా వీరికి ప్రేమ మాత్రం తగ్గలేదంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అధిష్టానం డబ్బులు తీసుకుని పదవులు ఇచ్చిందని సమావేశాల్లో మాట్లాడడం చూస్తుంటే వీరికి టిడిపి అధిష్టాన ఆదేశాలు కానీ విధివిధానాలు కానీ ఏమీ అవసరం లేదని స్పష్టం అవుతుంది. మొత్తానికి నెలకోసారి ప్రెస్ మీట్ పెడుతూ ఏదో ఒక విధంగా రాజంపేట ఇన్చార్జిని ఇబ్బందులు చేయాలని ప్రయత్నాలు తప్పితే ఆరోపణలకు ఆధారాలు చూపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మరి ఒక్కొక్క నాయకుడు పరిస్థితి ఎలా ఉందో కింద తెలియ చేద్దాం...

### నేనే సీనియర్,, అని మాత్రం చెయ్యం,, ఆరోపణలు చేస్తాం,,

నేనే సీనియర్ అనే నాయకుడు టిడిపిలో చాలా సీనియర్ నాయకుడని చెప్పుకుంటారు. అయితే గతంలో జగన్మోహన్ రాజుకు అత్యంత సన్నిహితుడుగా ఉన్న ఈయన రాను రాను సాన్నిహిత్యం కాస్త స్వార్థంగా మారిందని మాటలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే జగన్మోహన్ రాజు ద్వారా కొంతమంది వైసీపీ నాయకులకు మేలు చేకూర్చే ప్రయత్నాలలో తన మాటలు చెల్లుబాటు కాకపోవడం, జడ్పిటిసి ఎన్నికలలో వైసీపీకి ఓటు వేయాలని కొందరు మైనార్టీలను ఉసిగొల్పడం, జడ్పిటిసి అభ్యర్థి భార్య ఎదురుగానే అధిష్టానం నిర్ణయించిన క్యాండిడేట్ పనికిరాడు ఓడిపోతాడు అని చెప్పడం, అలాగే నిత్యం ఇక్కడ ఉన్న నాయకులకు వ్యతిరేకంగా పనిచేయడం, అలాగే ఒక్క జగన్మోహన్ రాజే కాకుండా ఎవరు ఇన్చార్జిగా ఉంటే వారికి వ్యతిరేకంగా పనిచేయడం ఈయనకు పరిపాటి అని తెలుగు తమ్ముళ్లే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. మరి ఈయన చేసిన ఆరోపణలలో వైసిపి నాయకులతో మాట్లాడుతున్నారు అనేది ప్రధానం, అలాగే కాంట్రాక్టర్లు అమ్ముకున్నారని మరొక ఆరోపణ. మరి ఎందుకు సాక్ష్యాలు కూడా బయట పెట్టాలి కదా. సీనియర్ నాయకునిగా ఒక సమావేశం ఏర్పాటు చేస్తే ఆరోపణలు చేసే ముందు ఆధారాలు పెట్టుకోవాలన్న కనీస అవగాహన ఈయనకు లేకపోయిందా. ఈసారైనా ఆరోపణలు చేసే ముందు ఆధారాలు ఉంచుకుంటే బాగుంటుందని పలువురు హితవు పలుకుతున్నారు.

### మున్సిపాలిటీలో దోపిడీపై అడ్డుకుంటే ఇన్చార్జి పై విమర్శలా,,,

ఇదే సమావేశంలో మున్సిపల్ దోపిడీ దారు నేను సీనియర్ నాయకున్ని. స్థానిక ఎన్నికల్లో నా సత్తా చూపుతా అంటూ సవాల్ విసిరారు. ఈయన వ్యవహారం ఏమిటంటే మున్సిపాలిటీ పరిధిలో వచ్చే మార్కెట్ గేటు వేలం పాట ఈయనే పాడారు. అనేక సంవత్సరాల నుండి వైసీపీ గవర్నమెంట్ లోను ఈయనదే రాజంపేటలో హవా. అది ఎంతలా అంటే ప్రభుత్వా నిబంధనల ప్రకారం వసూలు చేయాల్సిన సొమ్ము పది రూపాయలు ఉంటే ఈయన బెదిరించి భయపెట్టి దౌర్జన్యంగా 50 నుంచి 100 రూపాయలు వసూలు చేసే అంత. మరి ఈ దోపిడీ విషయం చిరు వ్యాపారుల ద్వారా ఇన్చార్జి దృష్టికి వెళ్లడం, ఇన్చార్జి అధికారులకు నిబంధనల మేర వ్యవహరించమని చెప్పడం, వ్యాపారులను వేధించడం సరికాదని అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో పాపం ఎన్ని రోజులు అధిక వసూళ్ల పేరుతో చిరు వ్యాపారుల రక్తం తాగిన వ్యక్తి కి ఇన్చార్జ్ అంటే కోపం ఏర్పడింది. ఈ విషయంపై కూడా అనేకమార్లు తెలుగుదేశం కార్యాలయముకు వచ్చి ఇన్చార్జిని బతిమాలడం, ఆయన ఈ విషయంలో తగ్గకపోవడంతో ఇన్చార్జ్ నష్టం చేశారని చెప్పడం చూస్తుంటే మాకు మేలు చేయాలి కానీ ప్రజలకు మేలు చేయడం ఏమిటని ఆ సమావేశం సాక్షిగా నాయకులు ప్రశ్నిస్తున్న తీరుపై రాజంపేటలోని చిరు వ్యాపారులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ రామకృష్ణ అనే వ్యక్తికి ఇంచార్జ్ చేసిన మోసం ఏమిటో ఒక్కసారి రాజంపేట మున్సిపల్ పరిధిలోని చిరు వ్యాపారులను అడిగితే ఎవరి బతుకేందో బయటపడుతుందనీ పలువురు తెలియజేస్తున్నారు.

### దోచుకుందాం కాపాడలేదు ఈ ఇంచార్జ్ మాకొద్దు,,,

ఇంకొక ఆయన మాజీ సర్పంచ్, ఈయన పంచాయతీ సర్పంచ్ గా కొనసాగినప్పుడు నిధుల స్వాహా పై ఆరోపణలు



రావడం అందుకు అధికారులు విచారణ జరపడం,చర్యలు తీసుకోవడం జరిగింది. అయితే నేను తెలుగుదేశం ప్రభుత్వంలో ఉన్నాను కాబట్టి ఈ వ్యవహారంలో ఇన్చార్జ్ తనకు సహాయం అందించలేదు కాబట్టి ఇన్చార్జి మాకొద్దు. అంటే ఇక్కడ పరిస్థితి ఏమిటంటే మీరు ఏమి చేసినా ఎంత దోచుకున్నా, ప్రజల సొమ్ములు కాజేసిన ఇన్చార్జి పూర్తి సహకారం అందించాలి. అలా కాకుండా నిజాయితీగా పనిచేస్తే మాత్రం నిజాయితీ గల నాయకుడు మాకెందుకు, మేము ఏమి చేసినా నాకు మద్దతు ఇచ్చే నాయకుడే మాకు కావాలి అనేది ఈయన వాదన. మరి తప్పు చేయకపోతే ఎదుర్కొనే అవకాశం అతనికి ఉన్న మరి అధికారులు తీసుకున్న చర్యలను ఇన్చార్జ్ అడ్డుకోలేదని అక్కసుతో చేసే ఆరోపణలకు విలువ ఎం ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇంకొక ప్రధాన అంశం ఏమిటంటే ఈయన తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వైసీపీ నాయకులతో చట్టా పట్టాలు వేసుకొని తిరుగుతూ తెలుగుదేశం ఇన్చార్జిపై నిత్యం ఆరోపణలు చేస్తూ ఉండడం చూస్తుంటే ఒక పథకం ప్రకారం వీరంతా ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని వీరబల్లి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### పగలు టిడిపి రాత్రి వైసీపీ

పగలు టిడిపి రాత్రి వైసీపీతో గడిపే ఒక నాయకుడు ముందుగా కులాన్ని అడ్డం పెట్టుకుని ఏదో చేయాలని చేశారు. అయితే ఆ పాచిక పారకపోవడంతో ఇప్పుడు వైసీపీతో అంట కాకుతున్న వారితో జతకట్టి ప్రశ్నించడం తప్ప పని చేసేది ఏమీ ఉండదు ఈ నాయకుడికి. గ్రామస్థాయి పదవుల నుండి అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటూ గతంలో తమకు అనుకూలంగా ఉన్న నాయకుల కోసం నేడు టిడిపి ఇన్చార్జి పై విమర్శలు చేయడంతో పాటు ప్రశ్నలు కూడా సంధించడం ఈయనకు అలవాటు. ఈయన అడిగే క్వశ్చన్ లు ఎలా ఉంటాయి అంటే అమరావతిలో బిల్డింగులు కడుతున్నారు రాజంపేటలో ఎందుకు కట్టలేదు. రైల్వే కోడూరులో చంద్రబాబు హామీలిచ్చారు రాజంపేటలో ఎందుకు తెచ్చుకోలేదు. మరి ఈ నాయకుడికి అర్థం కాని విషయం ఏమిటంటే ప్రాంతాన్ని బట్టి అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయి. రాజంపేటకు కూడా ప్రభుత్వం పరిశ్రమలు కేటాయించారు. పార్టీకి వ్యతిరేకంగా వేరొక పార్టీకి నామినేషన్ వేసిన చరిత్ర కూడా ఈ నాయకుడు సొంతం. మరి పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా నామినేషన్ వేసిన వ్యక్తి ఈరోజు రాజంపేట ఇన్చార్జి గురించి మాట్లాడుతుంటే ప్రజలు కూడా నవ్వుతారనే అనుమానం కూడా వారికి లేకపోవడం గమనార్హం. ఇలా ఒకరేమిటి రాజంపేట టిడిపి ఇన్చార్జి పై ఆరోపణలు చేసే ప్రతి ఒక్కరూ వారి వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేస్తున్నారు అన్నది ప్రతి ఒక్కరికి తెలుసు అని, ఎవరేమనుకున్న టిడిపి బలవపేతానికి, అధిష్టానం పెట్టుకున్న నమ్మకాన్ని పెట్టుకునేందుకే టిడిపికి పట్టిన బూజును దులిపేందుకే జగన్మోహన్ రాజు కఠినంగా వ్యవహరిస్తున్నారనేది నియోజకవర్గంలో వినిపిస్తున్న మాట.

# మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

**- వడమాలపేట పోక్సో హత్య కేసులో నిందితుడికి సహజ మరణం వరకు కఠిన కారాగార శిక్ష పడేలా చేసిన దర్యాప్తు బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.**

**- విశేష సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రం. ప్రదానం చేశారు.**

**- శాస్త్రీయ దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాలు, సకాలంలో చార్జిషీట్ దాఖలు చేయడం వల్ల నేరం రుజువైంది.**

**ప్రజా సీమ ; తిరుపతి.**

వడమాలపేట పోలీస్ స్టేషన్ క్రైమ్ నెం.102/2024 పోక్సో కేసులో శాస్త్రీయ దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాలతో నేరాన్ని రుజువు చేయడంతో గౌరవ పోక్సో ప్రత్యేక న్యాయస్థానం, చిత్తూరు జిల్లా నిందితుడికి సహజ మరణం వరకు కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది.ఈ కేసును జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని స్వయంగా పర్యవేక్షించారు. పుత్తూరు డీఎస్పీ శ్రీ జి. రవి కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు బృందం సంఘటన జరిగిన మరుసటి రోజే నిందితుడిని అరెస్టు చేసి, శాస్త్రీయ ఆధారాలతో త్వరితగతిన చార్జిషీట్ దాఖలు చేసి నేరం రుజువు అయ్యేలా చేశారు.ఈ సందర్భంగా కేసులో విశేష సేవలు అందించిన డీఎస్పీ జి. రవి



కుమార్, ఇన్స్పెక్టర్ సి. వెంకటేష్, ఎస్ఐ కె. ధర్మారెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు జె. రమణరాజు, బి. గిరీష్ బాబు, కానిస్టేబుళ్లు కె. ఓంకార్, ఎన్. వెంకటమునిలకు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై నేరాలకు పాల్పడే వారికి ఈ తీర్పు గట్టి హెచ్చరిక అని పేర్కొన్నారు. బాలలపై జరిగే ఘోర నేరాల్లో నిందితులకు త్వరితగతిన కఠిన శిక్ష పడేలా చేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం తిరుపతి జిల్లా పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు.

ప్రజాసీమ

# వైసీపీ వికృత రాజకీయాలను ఖండిస్తున్నాం

## కుల, మత విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలి

## కిషోర్ గునుకుల - జనసేన నాయకులు

**ప్రజా సీమ ప్రతినిధి - శ్రీకాళహస్తి**

ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాలు, బహిరంగ వేదికల ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు చేస్తుండగా..వాటిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమర్థిస్తున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల విమర్శించారు. ఆయన మాట్లాడుతూ. .ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పై ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో సహజమని ప్రతి సంఘటనకు కులం, మతం అనే రంగులు పులిమి సమాజంలో విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం అత్యంత ప్రమాదకరమని అన్నారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో చోటు చేసుకున్న అనేక ఘటనలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కుల, మత కోణంలో చూపిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అభివృద్ధి పై చర్చించకుండా..ప్రజా సమస్యలకు పరిష్కారాలు సూచించకుండా సమాజాన్ని విభజించే రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులు హిందూ దేవతల పై జాతీయ నాయకుల పై దేశ సార్వభౌమత్వం పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సందర్భాల్లో కూడా వైసీపీ నాయకులు వారిని సమర్థించేలా మాట్లాడడం ప్రజల్లో అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. అలాంటి వ్యాఖ్యలను సమర్థించడం వల్ల సమాజంలో ఉద్రిక్తతలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇటీవల జరిగిన వివిధ ఘటనల్లో విచారణ కొనసాగుతున్నప్పటికీ వాటిని కూడా కులపరమైన కోణంలో చూపిస్తూ ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం ద్వారా సమాజంలో విభేదాలను పెంచే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. చట్టం తన పని తాను చేసుకోవాలని నేరం చేసిన వ్యక్తికి కులం, మతం ఆధారంగా మద్దతు ఇవ్వడం సరైన రాజకీయ విధానం కాదన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ పరిపాలనకు ప్రతీకలని గుర్తు చేశారు. కుల, మత విభజనలు లేని సమాజ నిర్మాణమే పవన్ కళ్యాణ్ లక్ష్యమని అదే దిశగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాజంలో ఐక్యత, సమానత్వం, సామరస్యాన్ని పెంపొందించే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అన్ని వర్గాలకు సమానంగా అందించే లక్ష్యంతో పనిచేస్తోందని ప్రజలు కూడా విభజన రాజకీయాలను తిరస్కరిస్తున్నారని అన్నారు. భవిష్యత్ తరాలు కుల, మత విద్వేషాలు లేని సమాజాన్ని కోరుకుంటున్నాయని అందువల్ల రాజకీయ పార్టీలు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. చివరగా..ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే



రాజకీయాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటనే విరమించుకోవాలని ప్రజా సమస్యలు, అభివృద్ధి, పరిపాలన వంటి అంశాలపైనే రాజకీయ చర్చలు జరగాలని జనసేన పార్టీ నాయకులు కిషోర్ గునుకుల కోరారు...

# భారీగా గుట్కా సీజ్,రూ.80 వేల నగదు స్వాధీనం

## - గుట్కాపేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాలతో అసాంఘిక శక్తులపై శనివారం జిల్లా పోలీసులు ముమ్మర దాడులు నిర్వహించారు.మదనపల్లెలో 1వ పట్టణ పరిధిలోని ఓ గోడౌన్‌పై 4 ప్రత్యేక బృందాలతో మెరుపుదాడులు చేశారు.యువతను నిర్వీర్యం చేస్తున్న కూల్ లిప్ సహా భారీగా నిషేధిత గుట్కా సీజ్ చేశారు.సంబేపల్లి పరిధిలో 2 చోట్ల,పీలేరు పరిధిలో 2 చోట్ల దాడులు జరిగాయి.మొత్తం 4 పేకాట శిబిరాల నుంచి 28 మందిని అరెస్ట్ చేసి రూ.80,690/- నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతూ మత్తుపదార్థాలు విక్రయించినా,పేకాట తదితర జూదాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.





# ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసుల సూచన.

- శనివారం రద్దీ నేపథ్యంలో రేణిగుంట బస్ స్టాండ్‌లో పోలీసుల అవగాహన కార్యక్రమం.
- ఆటో డ్రైవర్లు, ప్రయాణికులకు ట్రాఫిక్ భద్రతపై కీలక సూచనలు.
- యూనిఫాం, చెల్లుబాటు అయ్యే వాహన పత్రాలు తప్పనిసరి.

**ప్రజా సీమ : తిరుపతి.**

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాల అమలు, ప్రజా భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలను పోలీసులు నిర్వహిస్తున్నారు. ప్రజల్లో ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం, సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం.

ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం రద్దీని దృష్టిలో ఉంచుకుని రేణిగుంట బస్ స్టాండ్‌లో ఆటో డ్రైవర్లు, ప్రయాణికులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బస్ స్టాండ్ పరిసరాల్లో అధిక రద్దీ కారణంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రజా భద్రతకు సహకరించాలని పోలీసులు సూచించారు .ఆటో డ్రైవర్లు విధి నిర్వహణ సమయంలో తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్‌తో పాటు అన్ని



తప్పనిసరి వాహన పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు.ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, ఆటోల్లో నిర్ణీత సంఖ్యకు మించి ప్రయాణికులను ఎక్కించకుండా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.

ప్రయాణికులు కూడా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల సహకారంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తిరుపతి జిల్లా పోలీసులు పునరుద్ఘాటించారు.

# సీటీఎం రోడ్డులో పార్కింగ్ ఆక్రమణలపై చర్యలు చేపట్టాలి

## - బీవైఎస్ అధ్యక్షులు పునీత్ కుమార్ డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లి పట్టణం,సీటీఎం రోడ్డులో గల వాణిజ్య సముదాయాల పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్లను నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార అవసరాలకు వాడుకుంటూ,ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని బీవైఎస్ ప్రతినిధులు మండిపడ్డారు.శనివారం బీవైఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీటీఎం రోడ్డులో ఉన్న దాదాపు అన్ని షాపింగ్ మాల్స్,కాంప్లెక్స్‌లు తమ సెల్లార్లలో పార్కింగ్ నిలిపివేసి,అక్కడ కూడా దుకాణాలు,గోడౌన్లు ఏర్పాటు చేసుకున్నాయి.దీనివల్ల ఇక్కడికి వచ్చే వాహనాలన్నీ రోడ్ల పక్కనే పార్క్ చేయాల్సి వస్తోంది.ఫలితంగా సీటీఎం రోడ్డులో నిరంతరం తీవ్రమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడి,సాధారణ ప్రజలు,పాదచారులు,అంబులెన్స్‌లు సైతం గంటల తరబడి నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని,పార్కింగ్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని గతంలోనే తాము మున్సిపల్ కమిషనర్‌కు లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశామని గుర్తు చేశారు.అయితే, అధికారులను దీనిపై వివరణ అడగగా సదరు వ్యాపార సంస్థలకు తాము నోటీసులు ఇచ్చామని చెబుతున్నారని,కానీ క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పురాలేదని వారు ధ్వజమెత్తారు.అధికారులు కేవలం తాము ఫిర్యాదు చేశాం కాబట్టి,ఆ సాకుతో చేతులు దులుపుకోవడానికి మాత్రమే నోటీసులు ఇచ్చారు తప్ప, ఆక్రమణలను తొలగించడానికి ఎలాంటి గట్టి చర్యలు తీసుకోలేదన్నారు. నోటీసులు ఇచ్చి ఇన్ని రోజులైనా ఒక్క సెల్లార్‌ను కూడా ఖాళీ చేయించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని వారు విమర్శించారు.ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు స్పందించి,కేవలం నోటీసులకే పరిమితం కాకుండా,సీటీఎం రోడ్డులోని కమర్షియల్ కాంప్లెక్స్ సెల్లార్లలో ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగించి,వాహనాల పార్కింగ్‌కు అవకాశం కల్పించాలని,లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని బీవైఎస్ హెచ్చరించింది.ఈ సమావేశంలో బీవైఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా వైద్యశాలగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తాం

## దాతల సహకారంతో ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడతాం

## రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడంలో వైద్యులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి

## రోగుల పట్ల సానుభూతితో మెలగాలి, ఏరియా ఆసుపత్రి ప్రతిష్టను పెంచాలి

## చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి

## ఆసుపత్రిలో ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు ప్రారంభోత్సవాలు

**ప్రజా సీమ ప్రతినిధి - పలమనేరు**

కూటమి ప్రభుత్వం నేతృత్వంలో పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా వైద్యశాలగా ఉన్నతీకరించేందు తమ వంతు కృషి చేస్తామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి సంయుక్తంగా ప్రకటించారు. ముందుగా పలమనేరు పట్టణంలో 20 లక్షల ఎంపీ నిధులతో పునఃర్నిర్మాణం చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పలమనేరు ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి. ప్రభుత్వ బాలికల వసతి గృహంలో అందుతున్న విద్యా , వసతి సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థినీల అవసరాలకు సోలార్, సింటెక్స్ ట్యాంకు అవసరమని గుర్తించిన ఎంపీ, ఎమ్మెల్యేలు త్వరలో వాటిని ఏర్పాటు చేసి బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత శాఖా అధి కారులను ఆదేశించారు. అనంతరం పలమనేరు ఏరియా ఆసుపత్రికి చేరుకొని అక్కడ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్, రూ. 3.80 లక్షలతో ఏర్పాటు చేసిన డబుల్ ఫ్రీజర్లను వారు ప్రారంభించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని వార్డులను పరిశీలించిన




ఎమ్మెల్యే, ఎంపీలు అక్కడ రోగులకు అందుతున్న సేవలు, సౌకర్యాల పై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరమైన పరికరాలు ఇతరత్రాల గురించి సూపరింటెండెంట్ మమతా రాణి ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకోచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పలమనేరు ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతంలోని ఆసుపత్రిని ఉన్నతీకరించాలని యోచించిన తాము ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో సంబంధిత శాఖ మంత్రితో పాటు ఉన్నతాధికారులతో చర్చించి ఆసుపత్రిని అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. వైద్యులు ,వైద్య సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి రోగుల పట్ల సానుభూతితో మెలగాలని సూచించారు. రోగులకు మెరుగైన సేవలు అందించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని పలమనేరు ఏరియా ఆసుపత్రి ప్రతిష్టను మరింత పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బాలాజీ కో - ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, పలమనేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, టిడిపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కూటమి నాయకులు కుట్టి, గిరిబాబు, నాగరాజు, సుధాకర్, ఖాజాపీర్ చాంద్ భాష, బాబాజాన్, లోకేష్, సుబ్బు, జిల్లా ఉపాధ్యక్షురాలు పర్వీన్, ప్రమీలమ్మలతో పాటు జనసేన అనాయకులు దిలీప్ కుమార్, హరీష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు...



# కమ్మ పాలెం ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన

## సిద్ధవటం ఎస్ఐ హారిక

**సిద్ధవటం ప్రజాసీమ**

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు సిద్దవటం పోలీస్ స్టేషన్ పరిధిలోని కమ్మ పాలెం గ్రామం లో శనివారం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్, కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమం జరిగింది. సిద్దవటం ఎస్.ఐ పి. హారిక, సిబ్బంది గ్రామస్తులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా, చోరీలను నివారించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, మహిళా భద్రత, డయల్ 112, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా లెనిన్ సక్సెస్ మీట్‌లో నాగార్జున




తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన 'లెనిన్' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం 'తండేల్' సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు 'లెనిన్' ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. 'లెనిన్' దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. 'కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. 'లెనిన్'తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు. అక్కినేని అభిమానులకు నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






# భాగ్యశ్రీ బోర్సే .. భావోద్వేగం

'లెనిన్'లో అఖిల్‌కు జోడీగా భారతి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు నటి భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా కోసం టీమ్ ఎంతో కష్టపడిందని ఆమె తెలిపారు. తాజాగా ఈ చిత్రం సక్సెస్‌మీట్‌లో భాగ్యశ్రీ మాట్లాడుతూ.. తన అభిమానులు తనను నిరంతరం ప్రోత్సహిస్తూనే ఉన్నారని ఈ చిత్రబృందంతో పాటు వాళ్లందరి వల్లే తాను ఈ స్థాయిలో ఉన్నానని ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. హైదరాబాద్ తనకు కర్మభూమి అని చెప్పారు.

# తండ్రిని హత్తుకున్న అఖిల్

అఖిల్ మూవీ హిట్ అయితే చూడాలని ఆశగా ఎదురుచూసిన అక్కినేని అభిమానుల కల నెరవేరింది. ఆయన కథానాయకుడిగా మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో రూపొందిన రూరల్ యాక్షన్ డ్రామా 'లెనిన్'. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ముఖ్యంగా అఖిల్ నటన, ద్వితీయార్ధంలో వచ్చే ట్విస్ట్‌లు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఈ సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ సక్సెస్ సెలబ్రేషన్స్ జరిగాయి. చిత్ర బృందం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంది. ఈ సందర్భంగా తండ్రి నాగార్జున పాదాలకు నమస్కరించిన అఖిల్.. ఆయన్ను గట్టిగా హత్తుకుని భావోద్వేగానికి గురయ్యారు.

# 24న రామాయణ ట్రైలర్ విడుదల




భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.




# ఓ సుకుమారి ట్రైలర్ విడుదల

'మసూద', 'పరేషాన్' చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ఓ సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో కూడిన ఈ చిత్రం జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మరో ప్రేమ కథాచిత్రం హృదయ మురళి




తమిళ హీరో అథర్వ 'హృదయం మురళి' అనే అనువాద చిత్రంతో బాక్సాఫీస్ బరిలో నిలిచారు. మనసులోని ప్రేమను బయటకు చెప్పలేని హృదయ (అథర్వ) అనే కుర్రాడి కథ ఇది. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన అతణ్ని మామయ్య (నట్టి సుబ్రహ్మణ్యం) అన్నీ తానై పెంచి పెద్ద చేస్తాడు. చిన్నప్పుడు స్కూల్లో తన ఇంగ్లీష్ టీచర్ గీత (జోనితా గాంధీ)పై పుట్టిన అమాయకపు క్రష్ నుంచి.. ట్యూషన్‌లో సమంత (ప్రీతి ముకుందన్).. కాలేజీ రోజుల్లో అముద (కయాదు).. ఇలా హృదయ జీవితంలో వివిధ దశల్లో పలు ప్రేమకథలుంటాయి. ప్రతి ఒక్కర్నీ గాఢంగా ప్రేమించినా.. మనసులోని ప్రేమను వ్యక్తపరచలేకపోతాడు. అయితే అదితి (మాళవిక మోహనన్)తో పెళ్లి పీటలెక్కడానికి పదిరోజుల సమయం ఉందనగా.. తన మనసులో దాగి ఉండిపోయిన ప్రేమని వ్యక్తపరిచేందుకు ఫ్రెండ్స్‌తో కలిసి న్యూయార్క్‌కి బయలుదేరుతాడు హృదయ. ముడిపెట్టి.. పాత జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ.. ఈతరం ప్రేక్షకులకూ కనెక్ట్ అయ్యేలా వినోదాత్మకంగా తీర్చిదిద్దిన తీరు ఆద్యంతం అలరిస్తుంది.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma